



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
మే 6, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య పెంపు

34 నుంచి 38కి విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం

పెండింగ్ కేసుల వేగవంత పరిష్కారమే లక్ష్యమన్న కేంద్రం

పార్లమెంట్‌లో త్వరలో బిల్లు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92 వేల కేసులు పెండింగ్



## తెలంగాణ ప్రజలకు ఎండ నుండి ఊరట

క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఒక డిగ్రీ మేర తగ్గిన ఉష్ణోగ్రతలు

రెండు మూడు రోజుల్లో మూడు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం

పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు

## యూఏఈపై ఇరాన్ దాడి

ముగ్గురు భారతీయులకు గాయాలు.. అంగీకరించలేమని భారత్ ఫైర్

హర్మూజ్‌నూ తెరవాలని పిలుపు.. శాంతి చర్చలకు సంపూర్ణ మద్దతు



# 'ప్రజాతీర్పుతో కాదు.. కుట్రతోనే మమ్మల్ని ఓడించారు'



రాజీనామా చేసే ప్రసక్తే లేదని మమతా బెనర్జీ స్పష్టం

బీజేపీ కంటే ఎన్నికల సంఘంతోనే పోరాడామని ఆరోపణ

ఓట్ల లెక్కింపులో భారీ అవకతవకలు జరిగాయన్న టీఎంసీ అధినేత్రి

ఇండియా కూటమి బలోపేతానికి కృషి చేస్తానని ప్రకటన

ఎన్నికల నిర్వహణపై విమర్శలు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఓటమి ప్రజాతీర్పు వల్ల కాదని, రాజకీయ కుట్రల ఫలితమేనని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారిగా మంగళవారం మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడిన ఆమె.. బీజేపీతో కాకుండా ఎన్నికల సంఘంతోనే పోరాడాల్సి వచ్చిందన్నారు. "మేము ప్రజల చేతిలో ఓడిపోలేదు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసి మమ్మల్ని పరిమిత సీట్లకే కట్టిపడేశారు. అలాంటప్పుడు నేను ఎందుకు రాజీనామా చేయాలి? గవర్నర్‌కు రాజీనామా లేఖ ఇవ్వాలనే ప్రశ్నే లేదు" అని మమత స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపులో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని, దాదాపు 100 స్థానాల్లో తమ గెలుపును అడ్డుకున్నారని ఆమె ఆరోపించారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం పూర్తిగా పక్షపాత ధోరణితో వ్యవహరించిందని విమర్శించారు. "నా రాజకీయ జీవితంలో ఇంత లోపభూయిష్టమైన ఎన్నికలు చూడలేదు. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ, ఈసీ కలిసి ఖూనీ చేశాయి" అని మండిపడ్డారు. ఎన్నికల ముందు కీలక అధికారులను బదిలీ చేయడం, తమ పార్టీకి అనుబంధ సంస్థలపై ఈడీ దాడులు నిర్వహించడం వంటి చర్యలు ముందస్తు వ్యూహంలో భాగమని మమత పేర్కొన్నారు. ఇండియా కూటమి నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్, ఉద్ధవ్ ఠాక్రే, అఖిలేశ్ యాదవ్, హేమంత్ సోరెన్ తదితరులు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారని వెల్లడించారు. ఇకపై విపక్ష ఐక్యత కోసం మరింత బలంగా

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాల్లో కూరుకుపోయింది: కేటీఆర్

పౌరసరఫరాల శాఖ అక్రమాలపై సీబీఐ, ఈడీ విచారణకు డిమాండ్

మార్క్‌ఫెడ్ ద్వారా భారీ అప్పులు తెచ్చి ధాన్యం కొనుగోళ్లకు మళ్లించారన్న ఆరోపణ

నర్సంపేటలో మక్కల కొనుగోలు కేంద్రం సందర్శించిన కేటీఆర్

ఆత్మబలిదానం చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి 5 లక్షల సాయం

నర్సంపేట : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. పౌరసరఫరాల కార్పొరేషన్‌లో జరిగిన

(మిగతా 2వ పేజీలో)

## తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ కసరత్తు

గవర్నర్‌కు టీవీకే అధినేత లేఖ.. బలం నిరూపిస్తామన్న హామీ

శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవ ఎన్నిక

విజయ్‌కు మద్దతు ఇవ్వడానికి సిద్ధమన్న కాంగ్రెస్

సీఎం పదవికి స్టాలిన్ రాజీనామా

రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యమన్న విజయ్



చెన్నై/దిల్లీ: తమిళనాడు రాజకీయాల్లో సంచలన మార్పులకు వేదికగా మారిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పాటుకు తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, సినీనటుడు విజయ్ వేగంగా అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తమ పార్టీని ఆహ్వానించాలని కోరుతూ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు విజయ్ లేఖ రాశారు. ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 15 రోజుల్లో అసెంబ్లీలో

(మిగతా 2వ పేజీలో)

# నైపుణ్యాల పెంపుతోనే యువతకు భారీ ఉద్యోగావకాశాలు

తెలంగాణ భవిష్యత్ ప్రణాళికపై సీఎం రేవంత్‌తో రఘురామ్ రాజన్ చర్చలు

స్కిల్స్, ఏఐ, స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సూచనలు

సులభతర వ్యాపార విధానాలతో పెట్టుబడులు పెరుగుతాయని వ్యాఖ్య

తమిళనాడు తరహా పారిశ్రామిక మోడల్ అవసరమని అభిప్రాయం

పరిశ్రమలకు తెలంగాణలో అనుకూల వాతావరణం ఉందన్న ప్రభుత్వం



హైదరాబాద్: యువత నైపుణ్యాలను ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దితే విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. మానవ వనరుల అభివృద్ధికి ముందు పోషకాహార లోపాన్ని తగ్గించడం అత్యవసరమని ఆయన సూచించారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో రఘురామ్ రాజన్ పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. జూబ్లీహిల్స్‌లో జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

(మిగతా 2వ పేజీలో)



## 'కాళేశ్వరం'పై భాజపా-భారాస కుమ్మక్కు రాజకీయాలు: పొంగులేటి

సీబీఐ విచారణలో ఆలస్యం వెనుక రాజకీయ ఒప్పందాలున్నాయన్న ఆరోపణ

తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ

హనుమకొండలో రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా ప్రారంభం

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రుల స్పష్టం

వ్యవసాయ సాంకేతికత, ఆధునిక పరికరాలతో ఆకట్టుకున్న ప్రదర్శనలు

వరంగల్: కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణ నివేదిక సీబీఐకి వెళ్లి నెలలు గడిచినా చర్యలు లేకపోవడం భాజపా--భారాస మధ్య రాజకీయ లాలూచీకి నిదర్శనమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. భవిష్యత్తులో రాజకీయ పొత్తుల కోసమే కాళేశ్వరం అంశంలో భాజపా వెనుకడుగు వేస్తోందని విమర్శించారు. హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడిన పొంగులేటి.. కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లు, విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాల్లో జరిగిన అవినీతిపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రులు, భాజపా ఎంపీలు నిజంగా చిత్తశుద్ధితో ఉంటే దోషులను శిక్షించేలా చర్యలు తీసుకోవాలని సవాల్ విసిరారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై పోరాడాల్సిన వ్యక్తి మళ్లీ అధికారంలోకి వస్తామని

(మిగతా 2వ పేజీలో)

# ప్రజా జీవితంలో సబితమ్మ నిండు నూరేళ్లు కొనసాగాలి

**- మీర్ పేట మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ యాదవ్**





**బాలాపూర్, వార్త మిర్రర్** పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహేశ్వరం ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి గారి జన్మ దినోత్సవ కార్యక్రమాన్ని జీహెచ్ఎంసి పరిధిలోని మీర్ పేట్ 60 వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లేలగూడ లోని వివేకానంద ఎక్స్ రోడ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి పేద ప్రజల ఆశీస్సులతో నూరేళ్లు ప్రజా జీవితంలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సబితమ్మ అభిమానులు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మహిళలు నాయకురాళ్ళు పాల్గొని కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబి తమ్మ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేసిన సేవలను గుర్తు చేస్తూ, మన మహేశ్వరం నియోజ కవర్గానికి సబితమ్మ నాయకత్వం వహించడం వల్లే నియోజకవర్గ అభివృద్ధిలో అగ్ర పథం లో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎం ఎం సి మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ ఎను గుల అనిత అనిల్ యాదవ్, మాజీకార్పొరేటర్లు సిద్ధల లావణ్య బీరప్ప, ధనలక్ష్మి రాజ కుమార్, గడ్డమీది రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, సిద్దాలపద్మ అంజయ్య, కాంటెస్ట్ కార్పోరేటర్లు బొమ్మ కంటి దయానంద్ ముదిరాజ్, అబ్బనమొని గోపి యాదవ్, సిరుర్ బాల్ రాజ్, తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్త, మాజీ టెంపుల్ డైరెక్టర్లు, మేకల యాదగిరి, సుర్వి లత శేఖర్ గౌడ్ , జ్ఞానేశ్వర్ చారి, మాజీ కోఆప్షన్ సభ్యులు స్నేహలత, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ పంతంగి మా ధవి, పార్టీ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్, మరియు ఐతరాజు వెంకటేష్, టిఆర్ఎస్వి నాయకులు పుప్పాల సాయి చరణ్, సీనియర్ నాయకులు బిందు గీత, లప్ప లక్ష్మణ్, తొలుసూరి నర్సింహా యాదవ్, మేకల కృష్ణ ముదిరాజ్, సత్యం, కడమంచి నర్సి ంహ్మా, తోటకూరి నాగరాజుయాదవ్ చందు శివకృష్ణ ముదిరాజ్, ధారల మధు, వెంకట్ రెడ్డి, కైలాసం,యాదగిరిరెడ్డి,జగల్ రెడ్డి, రూప్‌కరన్‌కార్యకర్తలు,సబితమ్మ అభిమానులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

## ఇద్దరి మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

**జహీరాబాద్ బైపాస్‌పై ఘోర రోడ్డు ప్రమాదం**

**ఆగి ఉన్న ట్రాలీ ఆటోను ఢీకొట్టిన కారు**

**ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి, మరో ముగ్గురికి గాయాలు**

**తుల్జాపూర్ నుంచి వస్తుండగా ప్రమాదానికి గురైన చేవెళ్ల వాసులు**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలో ఈరోజు తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైపాస్ రోడ్డులో ఆగి ఉన్న ట్రాలీ ఆటోను వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఒక కారు బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రంగారెడ్డి జిల్లా చేవెళ్లకు చెందిన కొందరు మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తుల్జాపూర్ భవానీ అమ్మవారిని దర్శించుకుని తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు జహీరాబాద్ బైపాస్ వద్దకు రాగానే అదుపుతప్పి, రోడ్డు పక్కన నిలిపి ఉన్న ట్రాలీ ఆటోను వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన ముగ్గురిని చికిత్స కోసం జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతులను చేవెళ్ల ప్రాంతానికి చెందినవారిగా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. పుణ్యక్షేత్రం నుంచి సంతోషంగా తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరగడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## ఢిల్లీలో కూడా ఇలాగే గెలిచారు

## బెంగాల్‌లో బీజేపీ గెలుపుపై స్పందించిన కేజ్రీవాల్

**మోదీ వేవ్ ఉన్నప్పుడే ఢిల్లీ, బెంగాల్‌లో బీజేపీ గెలవలేకపోయిందన్న కేజ్రీవాల్**

**మోదీకి ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో ఎలా గెలిచిందని ప్రశ్న**

**ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేస్తోందని ఆగ్రహం**



పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించడంపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఢిల్లీ తర్వాత, బెంగాల్‌లో కమలం పార్టీ విజయంపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీకి ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో బీజేపీ బెంగాల్‌లోకి ఎలా ప్రవేశించిందో చెప్పాలని నిలదీశారు. మోదీ వేవ్ బాగా ఉన్న సమయంలోనూ ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలలో బీజేపీ గెలవలేకపోయిందని అన్నారు. 2015లో ఢిల్లీలో, 2016లో బెంగాల్‌లో బీజేపీకి మూడు సీట్ల చొప్పున మాత్రమే వచ్చాయని గుర్తు చేశారు. కానీ మోదీ ప్రజాదరణ అట్టడుగు స్థాయికి పడిపోయిన ప్రస్తుత సమయంలో అవే ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలలో ఎలా గెలిచిందో చెప్పాలని అన్నారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు. మన దేశం ప్రస్తుతం అతిపెద్ద సంక్షోభంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2025 ఢిల్లీ ఎన్నికల్లో తన ఓటమిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీజేపీ ప్రత్యర్థి పార్టీలను బలహీనపరిచేందుకు 'ఓట్ల తొలగింపు' అనే వ్యూహాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. 2025లో ఢిల్లీలో, ఇప్పుడు బెంగాల్‌లో జరిగింది ఇదే అని తెలిపారు. తాను జైలుకు వెళ్లకముందు తన నియోజకవర్గంలో 1.48 లక్షల ఓట్లు ఉండేవని, తాను తిరిగి వచ్చేసరికి అవి 1.06 లక్షలకు పడిపోయాయని తెలిపారు. కేవలం ఆరు నెలల్లో 42 వేల ఓట్లను తొలగించారని మండిపడ్డారు. అంతకుముందు ఎన్నికల్లో తాను 30 వేల ఓట్ల మెజారిటీతో గెలిచానని, కానీ ఓట్ల తొలగింపు తర్వాత మూడు వేల ఓట్లతో ఓడిపోవాల్సి వచ్చిందని అన్నారు. మహారాష్ట్ర సహా వివిధ రాష్ట్రాల్లో కూడా ఇలాగే జరిగిందని అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని హెచ్చరించారు.



## సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య పెంపు

**34 నుంచి 38కి విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

**పెండింగ్ కేసుల వేగవంత పరిష్కారమే లక్ష్యమన్న కేంద్రం**

**పార్లమెంట్‌లో త్వరలో బిల్లు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం**

**ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92 వేల కేసులు పెండింగ్**

**నవంబర్‌లోపు నలుగురు న్యాయమూర్తుల పదవీ విరమణ**

న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రధాన న్యాయమూర్తితో కలిపి 34గా ఉన్న జడ్జీల సంఖ్యను 38కి పెంచే ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం మంగళవారం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. సుప్రీంకోర్టులో పెరుగుతున్న పెండింగ్ కేసులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు వేగవంతమైన న్యాయసేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సుమారు 92 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కేసుల భారాన్ని తగ్గించడానికి, విచారణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి జడ్జీల సంఖ్య పెంపు అవసరమైందని కేంద్రం భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు అనుగుణంగా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టనున్నారు. బిల్లు ఆమోదం పొందితే సుప్రీంకోర్టు న్యాయమూర్తుల మొత్తం సంఖ్య 38కి చేరనుంది. ప్రస్తుతం సీజేఐతో కలిపి 32 మంది న్యాయమూర్తులు సేవలందిస్తుండగా, రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతేకాకుండా ఈ ఏడాది నవంబర్‌లోపు మరో నలుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు ప్రణాళికగా కేంద్రం ఈ చర్య చేపట్టినట్లు తెలుస్తోంది. 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు కేవలం 8 మంది న్యాయమూర్తులతో ప్రారంభమైన సుప్రీంకోర్టు, కాలక్రమేణా విస్తరించుకుంటూ వచ్చింది. చివరిసారిగా 2019లో జడ్జీల సంఖ్యను 30 నుంచి 33కి (సీజేఐ మినహా) పెంచారు. తాజా నిర్ణయంతో దేశ అత్యున్నత న్యాయవ్యవస్థలో న్యాయమూర్తుల బలం మరోసారి పెరగనుంది.

## తెలంగాణ ప్రజలకు ఎండ నుండి ఊరట

**క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఒక డిగ్రీ మేర తగ్గిన ఉష్ణోగ్రతలు**

**రెండు మూడు రోజుల్లో మూడు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం**

తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడుతున్నారు. సాయంత్రం దాకా ఎండ, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం ఏడు గంటలకే ఎండ తీక్షణంగా కాస్తోంది. కాగా, క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో తెలంగాణలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒక డిగ్రీ మేర తగ్గాయి. రానున్న రెండు మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు తగ్గే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి మళ్లీ క్రమంగా ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు తెలిపారు. ఈరోజు, రేపు, ఎల్లుండి క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### నైపుణ్యాల పెంపుతోనే యువతకు

## భారీ ఉద్యోగావకాశాలు

హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘురామ్ రాజన్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు సులభతర వాణిజ్య విధానాలను అమలు చేస్తే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు ఆకర్షితమవుతాయని అన్నారు. స్టార్టప్‌లకు ప్రోత్సాహం ఇస్తే ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయని పేర్కొన్నారు. పాఠశాల విద్య నుంచి సాంకేతిక, వైద్య విద్య వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ విషయంలో మార్గదర్శక సూచనలు ఇవ్వాలని రఘురామ్ రాజన్‌ను కోరారు. సరైన విధానంలో ఏఐ వినియోగిస్తే సమాజానికి విస్తృత ప్రయోజనం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళనాడు తరహా పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తే తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని రఘురామ్ రాజన్ సూచించారు. డేటా సెంటర్ల విస్తరణతో విద్యుత్, నీటి అవసరాలు పెరుగుతాయని పేర్కొన్నారు. త్వరలో హైదరాబాద్ పర్యటనకు వస్తానని తెలిపారు. స్కిల్స్ యూనివర్సిటీలు, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా మధ్యస్థాయి ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలకు కావాల్సిన భూమి, మౌలిక వసతులు, రవాణా సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లతో తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఐటీ, ఫార్మా, డేటా సెంటర్ల రంగాలకు తెలంగాణలో అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో అధికారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### 'కాళేశ్వరం'పై భాజపా-భారాస కుమ్మక్కు రాజకీయాలు: పొంగులేటి

ప్రగల్భాలు పలుకుతున్నారని వ్యాఖ్యానించారు. తడిసిన ధాన్యం అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగినట్లే ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ అమలు చేశారని చెప్పారు. రూ.21 వేల కోట్ల మేర రైతు రుణాలను మాఫీ చేశామని పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ భాజపాపై విమర్శలు గుప్పిస్తూ.. నినాదాలతో కాకుండా తెలంగాణకు నిధులు, పథకాలు అవసరమని అన్నారు. రాష్ట్రానికి కేంద్రం తగిన సహకారం అందించడం లేదని విమర్శించారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రైతు పక్షపాతి అని అన్నారు. రైతుల ఆశీర్వాదాలతోనే ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే రైతు మేళాలో వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక సాంకేతికత, పంటల వంగడాలు, యంత్ర పరికరాలు, పశు సంవర్ధక ఉత్పత్తులు ప్రదర్శనకు ఉంచారు. గుజరాత్, పంజాబ్, హరియాణా తదితర రాష్ట్రాలకు చెందిన పశువులు, వివిధ జాతుల కోళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రైతులకు అధిక దిగుబడులు, లాభదాయక వ్యవసాయంపై వివిధ శాఖలు అవగాహన కల్పిస్తున్నాయి.

### 'ప్రజాతీర్పుతో కాదు.. కుట్రతోనే మమ్మల్ని ఓడించారు'

పనిచేస్తానని చెప్పారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) పేరుతో లక్షలాది ఓట్లను తొలగించారని, తర్వాత ఒత్తిడితో కొంతమేర తిరిగి చేర్చారని మమత ఆరోపించారు. ఫలితాల అనంతరం టీఎంసీ కార్యకర్తలపై దాడులు జరిగాయని, హింసాత్మక ఘటనలపై నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో కేంద్ర బలగాలు అనుచితంగా ప్రవర్తించాయని, తనను కూడా తోసివేశారని మమత అన్నారు. టీఎంసీ ఏజెంట్లను కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించలేదని ఆరోపించారు. "మేం పోరాటం ఆపం. పులిలా తిరిగి లేస్తాం. అధికార కుర్చీల కంటే ప్రజలే మాకు ముఖ్యం" అని ఆమె స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో బీజేపీ శాసనసభాపక్ష నేతల ఎంపిక కోసం పార్టీ కేంద్ర పరిశీలకులను నియమించింది. బెంగాల్‌కు అమిత్ షా, అస్సాంకు జేపీ నడ్డాను పరిశీలకులుగా అధిష్టానం ఖరారు చేసింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాల్లో కూరుకుపోయింది: కేటీఆర్

అక్రమాలపై సీబీఐ, ఈడీలతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భాజపాకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేపట్టాలని సవాల్ విసిరారు. వరంగల్ జిల్లా నర్సంపేట వ్యవసాయ మార్కెట్లోని మార్క్‌ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సందర్శించిన కేటీఆర్ రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం లోపభూయిష్ట విధానాలతో పౌరసరఫరాల కార్పొరేషన్‌పై భారీ అప్పుల భారం మోపిందన్నారు. మార్క్‌ఫెడ్‌ను ముందుపెట్టి రూ.22 వేల కోట్ల అప్పులు తెచ్చి ధాన్యం కొనుగోళ్లకు మళ్లించారని ఆరోపించారు. రైతులకు సకాలంలో రైతుబంధు అందించడం, మక్కలు, ధాన్యం కొనుగోళ్లపై దృష్టి పెట్టడం మానేసి ప్రభుత్వం ఇతర విషయాల్లో మునిగిపోయిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి చేస్తుంటే భాజపా కాపాడుతోందని ఆరోపించారు. ఈ అంశంపై తమ పార్టీ నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇప్పటికే సీబీఐ, ఈడీకి ఫిర్యాదు చేశారని వెల్లడించారు. అనంతరం ముత్తోజిపేటలో ఇటీవల ఆత్మబలిదానం చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్‌గౌడ్ కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. బీఆర్ఎస్ తరఫున కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, సిరికొండ మధుసూదనాచారి, పెద్ది సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 9 నుంచి

## వీహెచ్ ఆమరణ నిరాహార దీక్ష... మోదీకి అల్టిమేటం!

**బీసీ కులగణన కోసం వీహెచ్ నిరాహారదీక్ష**

**8వ తేదీ లోపు మోదీ స్పష్టతనివ్వాలని డిమాండ్**

**బీసీనని చెప్పుకునే మోదీ బీసీలపై వివక్ష చూపుతున్నారని మండిపాటు**



బీసీ కుల గణన విషయంలో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తోందంటూ, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు (వీహెచ్) సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి ఆమరణ నిరాహార దీక్షకు దిగబోతున్నట్లు ఆయన ప్రకటించారు. కేంద్రం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు తన పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. మే 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు రానున్న నేపథ్యంలో, వీహెచ్ కీలక అల్టిమేటం జారీ చేశారు. 8వ తేదీ లోపు కుల గణనపై స్పష్టత ఇచ్చిన తర్వాతే ప్రధాని రాష్ట్రంలో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ఓసీ అయినప్పటికీ తెలంగాణలో బీసీ కుల గణన కోసం చొరవ తీసుకున్నారని, కానీ తాను బీసీని అని చెప్పుకునే మోదీ మాత్రం బీసీలపై వివక్ష చూపుతున్నారని దుయ్యబట్టారు. మోదీ పాలనలో నిత్యావసర ధరలు పెరిగి సామాన్యులు, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు.



## ఘనంగా మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 5:

సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా నగరంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వ ఆర్‌టీఏ సభ్యులు, సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు సురేష్ లాల్ నేతికర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు సురేష్ లాల్ మాట్లాడుతూ అంజన్ కుమార్ యాదవ్ ప్రజాసేవలో చూపుతున్న నిబద్ధత అభినందనీయమని కొనియాడారు. ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 5జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానించిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చెట్లపెల్లి తులసి రాజు, సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉప సర్పంచ్ మారుపాక నారాయణ, ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, రాజేష్, నరేష్, గ్రామ ప్రజలు, తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది.



## గ్రామ దేవతల పునఃప్రతిష్ట కరపత్రం ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 5

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ పంచాయతీ వద్ద గ్రామ దేవతల పునఃప్రతిష్ట కార్యక్రమ కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన -మహేందర్, ఉప సర్పంచ్ మూగల సంజీవ చారి, కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి కృష్ణా రెడ్డి ఉపాధ్యక్షులు రొండ్ల రాజేశం, కార్యదర్శి హరీష్ తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్, తాజా మాజీ వైస్ ఎం పి పి మహేశ్వర్ రావు కుల సంఘాల పెద్ద మనుషులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పూలే విగ్రహం వద్ద విరిగిన ఐరన్ మెట్లు వెంటనే బాగు చేయాలి



సికింద్రాబాద్, మే 5 (వార్త మిర్రర్):

లాలాపేట కార్తీక్ గార్డెన్ సమీపంలో ఉన్న జ్యోతిబాపూలే విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రేలింగ్, ఐరన్ మెట్లు ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో దెబ్బతిన్నాయి. దీంతో మెట్లు పూర్తిగా విరిగిపోయి, విగ్రహానికి చేరుకునే మార్గం అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న స్వేరోస్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యదర్శి కుమార్ షాను, తార్నాక డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనురుధ్ సోమవారం అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక పరివర్తనకు కృషి చేసిన మహనీయుల విగ్రహాలకు సరైన రక్షణ లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం మెట్లు మాత్రమే దెబ్బతిన్నాయని, విగ్రహానికి హాని కలిగితే బాధ్యత ఎవరు వహిస్తారనే ప్రశ్నను లేవనెత్తారు. మెట్లు విరిగిపోవడంతో పూలే విగ్రహానికి పూలదండలు అర్పించే అవకాశమే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి సీసీ కెమెరాల ఆధారంగా రేలింగ్‌ను ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, అలాగే రేలింగ్, ఐరన్ మెట్లను తక్షణమే మరమ్మతు చేయాలని వారు డిమాండ్ చేశారు. మహనీయుల విగ్రహాల వద్ద తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.



## కార్మికులు కార్మిక శాఖ గుర్తింపు కార్డులు పొందాలి....

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 5: అసంఘటిత కార్మికులు తప్పని సరిగా తమ వివరాలు నమోదు చేసుకుని లేబర్ కార్డు పొందాలని, తద్వారా ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలని రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు.. రాయికల్ పురపాలక కార్యాలయంలో మంగళవారం మెట్పల్లి కార్మిక శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో లేబర్ కార్డుల నమోదు, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.. ఈనెల 10 వరకు మండల కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మెట్పల్లి అసిస్టెంట్ కార్మిక శాఖ అధికారి కృష్ణ సాగర్ అన్నారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాకేష్ నాయక్, పుర్రె శ్రీధర్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి ,మచ్చ శేఖర్, తోపారపు సురేష్, వేముల రాము, వాసం రాజేందర్, ఏనుగందుల లింగం గౌడ్, అలీ తదితరులున్నారు..

# తార్నాక డివిజన్‌లో ఓటర్ల సవరణ పనులపై డిప్యూటీ కమిషనర్ పర్యటన



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 5 : జిహెచ్ఎంసి పరిధిలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాల నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్ సుధీర్ సింగ్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్‌లో బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ ఆధ్వర్యంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా క్యాంప్ నం.6, వీసీ లార్జ్, జేమ్స్ ఓస్మానియా ప్రాంతాల్లో జరుగుతున్న ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియలను పరిశీలించారు. బీఎల్ఓలు ఆనంద్ కుమార్, లీలావతి, మాధవి నిర్వహిస్తున్న పనితీరును సమీక్షించి, నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా యాకూబ్ షరీఫ్, రాజు, ఖాజా, అరుణ్, మధుకర్ తదితర స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆనంద్ కుమార్, లీలావతి, మాధవి, బీఆర్ఎస్ నాయకులు గుండెల్లి మధుకర్, యాకూబ్ షరీఫ్, రాజు, ఖాజా, అరుణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఓయూ ఎలక్ట్రికల్ విభాగంలో గ్యాదరి బలరాంకు డాక్టరేట్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 5... ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి, సిద్దిపేటకు చెందిన గ్యాదరి బలరాంకు డాక్టరేట్ (పీహెచ్‌డీ) వరించింది. యూనివర్సిటీ అధికారులు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు ఓయూ ఎలక్ట్రికల్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పి. సతీష్ కుమార్ పర్యవేక్షణలో బలరాం తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన "హార్మోనిక్స్ రిడక్షన్ అండ్ బ్యాలెన్స్ ఫేజ్ ట్రాన్సిషన్ ఇన్ హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ సోర్సెస్ ఇన్ ఏ మైక్రో గ్రిడ్ పవర్ సిస్టమ్స్" అనే అంశంపై సమర్పించిన ప్రతిభావంతమైన పరిశోధనా గ్రంథానికి గాను ఓయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా పీహెచ్‌డీ సాధించిన గ్యాదరి బలరాంను పలువురు అధ్యాపకులు, తోటి విద్యార్థులు ఘనంగా అభినందించారు. ఎలక్ట్రికల్ విభాగం హెచ్ఓడీ ప్రొఫెసర్ సుశీల, బీఓఎస్ చైర్మన్ ప్రొఫెసర్ మంగు, ఇతర ప్రొఫెసర్లు ఏసురత్నం, మల్లేశం, విద్యాసాగర్, శిరీష, రమణ తదితరులు బలరాంకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన ఇలాంటి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# రైతులకు వరికి ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తలు, అధికారులచే అవగాహన

**ఆయిల్ పామ్ పంటవల్ల అధిక లాభాలు ఉన్నాయి ,**

**కూరగాయల సాగు విస్తీర్ణం పెంచాలి**

**జగిత్యాల ఎం ఎల్ ఏ సంజయ్ కుమార్**






వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 5 ప్రజాపాలన

ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున జగిత్యాల్ లోని బి.ఎల్.ఎన్ గార్డెన్స్ నందు జగిత్యాల్ నియోజకవర్గ రైతులకు వరికి ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తలు, అధికారులచే అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ పంట ఆవశ్యకత, కూరగాయల సాగు వల్ల కలిగే లాభాలు, వివిధ ప్రభుత్వ పథకాలను జగిత్యాల్ నియోజకవర్గ ఉద్యాన అధికారి శ్రీమతి కె. స్వాతి వివరించారు. ఆదర్శ రైతులు తమ అనుభవాలను, అధిక ఆదాయం పొందే మార్గాలను ఇతర రైతులతో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జగిత్యాల్ శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటవల్ల అధిక లాభాలు ఉన్నాయని, కూరగాయల విస్తీర్ణం రోజురోజుకి తగ్గుతున్నందున వాటి విస్తీర్ణం పెంచి అధిక ఆదాయాన్ని పొందాలని సూచించారు. జిల్లా ఉద్యాన అధికారి శ్రీమతి లత మాట్లాడుతూ 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం జిల్లాలో ఇప్పటివరకు 22 మంది రైతుల నుండి 17 మెట్రిక్ టన్నుల గెలలను లోహియా కంపెనీ కొనుగోలు చేసి రైతుల ఖాతాలో రూ. 3,92,000/- జమచేయడం జరిగిందని తెలిపారు. అనంతరం హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, పొలాస పరిశోధనా స్థానం శ్రీమతి కె. స్వాతి మాట్లాడుతూ రైతులు ఒకే వరి పంట వేస్తే భూములు చౌడుగా మారుతాయని, పంట మార్పిడి చేయాలని, మామిడిలో జూన్, జులై నెలలో కొమ్మ కత్తిరింపులు చేస్తేనే పూత, పిందె దశలో అధిక గాలి, వెలుతురు ప్రసరించి చీడపీడల సమస్య తగ్గుతుందని సూచించారు. లోహియా కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీ మురళీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల తోటల వద్దనే గెలలు కొనుగోలు చేస్తున్నామని, ఉత్పత్తి పెరిగినకొలది గెలల సేకరణ కేంద్రాలు ఏర్పాటుచేసి కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి శ్రీమతి కె. లత, ఏఎంసీ చైర్మన్ నారాయణ రెడ్డి, ప్రజాపాలన స్పెషల్ ఆఫీసర్ ఎం. రమేష్, హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, పొలాస కె. స్వాతి, జగిత్యాల్ మండల ఎంపీడీఓ విజయలక్ష్మి, జగిత్యాల్ నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. స్వాతి, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులు, లోహియా అయిల్ పామ్ కంపెనీ జన రల్ మేనేజర్ మురళీధర్, క్షేత్ర సిబ్బంది, కుమార్, సిగ్నెట్ కంపెనీ డ్రిప్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మాణిక్యేశ్వరి నగర్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 5 : తార్నాక డివిజన్ పరిధిలోని మాణిక్యేశ్వరి నగర్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి తార్నాక సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధీర్ సింగ్‌తో కలిసి తార్నాక డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి హరి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆలకుంట సరస్వతి హరి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా 20 ఏళ్ల క్రితం ఉన్న ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకోవడం వల్ల అనుమానాలకు తావిస్తున్నదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసి అధికారులు ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించి వారి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. అలాగే కొత్త ఓట్ల నమోదుతో పాటు, మరణించిన వారి పేర్లు సరైన ధృవీకరణతో జాబితా నుంచి తొలగించాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. జిహెచ్ఎంసి నియమించిన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని సూచించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయా లేదా తనిఖీ చేసుకోవాలని, అవసరమైతే కొత్తగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు జగన్ కుమార్, ఓర్సు శేఖర్, వరికుప్పల కుమార్ తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మెట్టుగూడ డివిజన్‌లో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 5: మెట్టుగూడ డివిజన్ తార్నాక విజయపురి కాలనీ కమిటీ హాల్‌లో కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ఓటర్ల జాబితా సవరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ తనయుడు తీగుళ్ల రామేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పరిశీలించి, ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయా లేదా తనిఖీ చేసుకోవాలని, అవసరమైతే కొత్తగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# పండగ షాపింగ్‌కు కోత!



రోజురోజుకూ పెరుగుతున్న ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. దీంతో జనం ఖర్చులు తగ్గించుకునే ఆలోచనలో ఉన్నారు. తాజాగా జరిగిన ఓ సర్వేలో ఈ విషయమే వెల్లడైంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో కొద్దిశాతం మంది మాత్రమే ఈ దసరా, దీపావళి సీజన్‌లో గతేడాదితో పోలిస్తే షాపింగ్ బడ్జెట్ పెంచే అవకాశం ఉందని 'యుగవ్ ఇండియా' సర్వే తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు 31 శాతం మంది మాత్రమే 2022తో పోలిస్తే ఈ సీజన్‌లో ఎక్కువ మొత్తం ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. అయితే, పోయిన సంవత్సరం ఈ సంఖ్య 36 శాతం. ఇక రెండు వంతుల మంది మాత్రం.. గత ఏడాదితో పోలిస్తే తమ ఇంటి ఖర్చులు బాగా పెరిగినట్టు వాపోయారు. కాగా, ఈ సర్వే కోసం ఆన్‌లైన్ ద్వారా 2,000 మంది నుంచి వివరాలను సేకరించారు.



# జై..జపాండి

ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.

# డ్రోన్.. నీళ్ల అడుగున!

పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్‌యీడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లో మసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ.4.6 లక్షలు. %ఎశీబఝఅతీశీఎశీ-అఎం.ఎశీఎ% ద్వారా ఖరీదు చేయవచ్చు.





# బిర్యానీలో నిమ్మరసం పిండుకుంటున్నారా..


సాధారణంగా నిమ్మకాయలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. ఒంట్లో వేడిని తగ్గించడానికి, డీహైడ్రేషన్‌కు గురైన బాడీని వెంటనే హైడ్రేట్ చేయడానికి నిమ్మరసాన్ని వినియోగిస్తుంటారు. పరగడుపునే నిమ్మరసంతో షర్బత్ చేసుకుని తాగితే కడుపులోని మలినాలు సులువుగా బయటికి పోతాయంటున్నారు. అదేవిధంగా కొన్ని రకాల ఆహార పదార్థాలకు కూడా నిమ్మ పులుపు తోడైతే ఆ ఆహారానికి కమ్మదనం వస్తుంది. కానీ, ఈ నిమ్మరసం కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిస్తే విషపూరితం అయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణుల చెబుతున్నారు. మరి నిమ్మరసంతో కలపకూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. పాల ఉత్పత్తులతో నిమ్మరసాన్ని కలపగూడదు. ఏ రకమైన పాల ఉత్పత్తులతో కూడా నిమ్మకాయను కలిపి తీసుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందంటున్నారు. పాలు, నిమ్మరసం ఒకేసారి తాగడం ఆరోగ్యానికి హానికరమని, దాంతో గుండెల్లో మంటగా అనిపించడం, వాంతులు అవడం లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా మసాలా వంటకాల్లో కూడా నిమ్మరసాన్ని ఉపయోగించడం మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బిర్యానీలు, ఇతర మసాలా ఆహారాల్లో ఘాటును భరించడం కోసం, పుల్లని రుచి కోసం చాలా మంది నిమ్మరసాన్ని పిండుకుంటారు. కానీ దానివల్ల ఎసిడిటీ బారినపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఎందుకంటే నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉండటమేగాక ఆ నిమ్మకాయ పిండుకోవడంవల్ల మసాలా ఘాటు తగ్గుతుంది. దాంతో అతిగా మసాలాను తీసుకుంటాం. ఇది ఎసిడిటీకి కారణమవుతుంది. రెడ్ వైన్ తీసుకునేటప్పుడు కూడా నిమ్మకాయను ఏ రూపంలోనూ తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. నిమ్మ రసం వైన్ రుచిని, వాసనను చెడగొట్టడమేగాక ఆరోగ్యానికి హాని చేస్తుందంటున్నారు. పెరుగు, చల్ల లాంటి పాల ఉత్పత్తులతో కూడా నిమ్మరసం తీసుకోవడం మంచిది కాదంటున్నారు. ఆయుర్వేదం ప్రకారం పాల ఉత్పత్తులతో నిమ్మరసం జోడించడం ఆరోగ్యానికి హానికరమంటున్నారు. శరీరంలో ఎసిడిటీని కలిగిస్తుందని చెబుతున్నారు.



# ఇంట్లోనే పిజ్జా చేసుకునేలా సరికొత్త మేకర్!

ఈ రోజుల్లో ఇంట్లోనే పిజ్జా మేకర్ ఉండాలని కోరుకుంటున్నారు పిజ్జా లవర్స్. ఈ ప్రొఫెషనల్ ఓవెన్ వంటగదిలో ఉంటే.. ఇష్టమైన పిజ్జాలను నచ్చిన విధంగా తయారు చేసుకోవచ్చు. మెషిన్ దిగువన ఉండే డ్యూయల్ హీటింగ్ ఎలిమెంట్స్ పైనున్న సిరామిక్ పిజ్జా ట్రేని వేడి చేస్తాయి. ఈ బేకింగ్ స్టోన్ పిజ్జాని వేగంగా గ్రిల్ చేస్తుంది. లో, హై, మీడియం అనే ఆప్షన్స్‌తో రూపొందిన ఈ మేకర్.. ఉపయోగించడం చాలా సులభం. పై మూడు ఆప్షన్స్‌తో టెంపరేచర్‌ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. దీనిలో సుమారుగా 11 అంగుళాల పిజ్జాను తయారు చేసుకోవచ్చు. ఇదే మోడల్‌లో కలర్స్, ఆప్షన్స్ వేరువేరుగా ఉండే డివైస్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

# దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం!



ఇది మన దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం. జార?ండ్‌లోని రామ్‌గఢ్ గ్రామంలో సోన్ నదీ తీరానికి చేరువలో పొంరా పహాడ్ కొండ మీద కొలువై ఉన్న ఈ దేవాలయం క్రీస్తుశకం 108 సంవత్సరం నాటిది. ఇది శాక్తేయ ఆలయం. ఇందులో కొలువై ఉన్న దుర్గాదేవిని ముండేశ్వరీదేవిగా పిలుస్తారు. అందువల్ల ఈ ఆలయం ముండేశ్వరీ ఆలయంగా ప్రసిద్ధి పొందింది. ఇదే ఆలయంలో శివుడు మండలేశ్వరుడిగా కొలువై పూజలందుకుంటున్నాడు. అసలు ఇక్కడి ముండేశ్వరి మొదటి పేరు మండలేశ్వరి అని, ముండుడు అనే రాక్షసుణ్ణి సంహరించడం వల్ల ముండేశ్వరి అనే పేరువచ్చిందని చెబుతారు. ఈ పురాతన ఆలయాన్ని 1915 సంవత్సరం నుంచి భారత పురాతత్త్వ శాఖ పరిరక్షిస్తూ వస్తోంది. ఈ ఆలయంలో ఏటా మహాశివరాత్రి, వసంత నవరాత్రులు, శరన్నవరాత్రులు జరుగుతాయి.